V3 NEWS
www.vishvambhara.com
తెలుగు దినపత్రిక
ప్రజా విశ్వంభర
అక్షరం సాక్షిగా..
ఆదివారం
09-08-2026
RNI No : TGTEL/25/A1676
సంపుటి : 02 | సంచిక : 27 | పేజీలు : 12 | వెల : 5/- తెలంగాణ / ఆంధ్రప్రదేశ్


ప్రజా విశ్వంభర పాఠకులకు, వీ3 న్యూస్ వీక్షకులకు, ప్రకటనకర్తలకు మహంకాళి అమ్మవారి
బోనాల శుభాకాంక్షలు



## మా ప్రభుత్వం వచ్చాక
# హిల్ట్ పాలసీ రద్దు చేస్తాం..

**ఎవరైనా డబ్బులు చెల్లిస్తే నష్టపోతారు జాగ్రత్త**

**10వేల ఎకరాలను ఎవరికో ధారాదత్తం చేయాలని చూస్తున్నారు**

- హిల్ట్ పాలసీపై సెప్టెంబర్‌లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తాం
- భూ మాఫియాతో చేతులు కలపొద్దని పారిశ్రామికవేత్తలను కోరుతున్నా
- కేసీఆర్ చేసినన్ని యాగాలు ఎవరూ చేయలేదు..
- యాగాలు చేయొచ్చు కానీ.. ప్రభుత్వం కూడా తన బాధ్యతలు నిర్వర్తించాలి
- పాలమూరు బిడ్డగా చెప్పుకొనే ఆయన.. ఆ జిల్లాకు సాగునీరు ఇవ్వట్లేదు..
- ఎక్కడికైనా వెళ్దాం.. 24 గంటల కరెంటు ఎక్కడ వస్తుందో చూపాలి
- తెలంగాణ నీటి హక్కుల్ని ఏపీ కొల్లగొడుతుంటే పట్టించుకోవట్లేదు
- కేసీఆర్ నాయకత్వంలో పెద్దఎత్తున పోరాటం చేస్తాం
- బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్

**విశ్వంభర, హైదరాబాద్:** నగరంలోని పారిశ్రామిక ప్రాంతాల్లోని భూములను బహుళ వినియోగ జోన్లుగా మార్చడమే లక్ష్యంగా ప్రభుత్వం తీసుకొచ్చిన హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్(హిల్ట్) పాలసీపై సెప్టెంబర్‌లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. 10వేల ఎకరాలను ఎవరికో ధారాదత్తం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. ఈ పాలసీపై పారిశ్రామిక అసోసియేషనర్లకు లేఖలు రాస్తామన్న ఆయన.. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక హిల్ట్ పాలసీ రద్దు చేస్తామని ప్రకటించారు. మీడియాతో ఇష్టాగోష్టిలో మాట్లాడిన కేటీఆర్.. ఈ పాలసీ కింద ఎవరైనా డబ్బులు చెల్లిస్తే నష్టపోతారు జాగ్రత్త అని హెచ్చరించారు. భూ మాఫియాతో చేతులు కలపొద్దని పారిశ్రామికవేత్తలను కోరుతున్నట్లు పేర్కొన్నారు.

**కేసీఆర్ చేసినన్ని యాగాలు ఎవరూ చేయలేదు..**

బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ చేసినన్ని యాగాలు ఎవరూ చేయలేదని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ నేతలు చేస్తున్న వరుణ యాగాలు సహా పలు అంశాలపై స్పందిస్తూ.. ‘‘యాగాలు చేయొచ్చు కానీ.. ప్రభుత్వం కూడా తన బాధ్యతలు నిర్వర్తించాలి. దైవకృపకు మానవ ప్రయత్నం కూడా ఉంటేనే ఫలితం వస్తుంది. హరీశ్‌రావు గుడికి వెళ్తే.. కాంగ్రెస్ నేతలు చిల్లరగా మాట్లాడుతున్నారు. క్షుద్ర పూజలంటూ కాంగ్రెస్ క్షుద్ర, సిగ్గుమాలిన రాజకీయాలు చేస్తోంది. వ్యవసాయం, రైతుల పట్ల.. మిగతా2లో...

# ప్రశ్నించడం కాదు.. పరిష్కారం చూపాలి

- దేశ యువతరం సామర్థ్యాలపై నాకు ఎంతో విశ్వాసం ఉంది
- వికసిత్ భారత్ దిశగా సాగే మన దేశ ప్రయాణానికి వారి అవసరం ఎంతో ఉంది
- నిత్య విద్యార్థులే విజేతలుగా నిలుస్తారు
- కొత్త పరిష్కారాలను కనుగొనే ధైర్యమే సవాళ్లను అవకాశాలుగా మార్చగలదు
- దేశ ప్రయోజనాల కోసం మనం ఏం చేయగలమనేది ప్రశ్నించుకోవాలి
- ఐఐటీ ఢిల్లీ స్నాతకోత్సవంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ

2




## రాజకీయాల్లో మహిళల భాగస్వామ్యమే
# ప్రజాస్వామ్యానికి పునాది


- దేశ భవిష్యత్తును నిర్ణయించే నిర్ణయాత్మక శక్తిగా ఎదగాలి
- మహిళల హక్కులు, రాజకీయ భాగస్వామ్యం కోసం కాంగ్రెస్ పార్టీ చారిత్రకంగా పోరాడింది
- అవకాశాలు కల్పిస్తే మహిళలు నాయకత్వంలో అద్భుతంగా రాణించగలరు
- మహిళలకు కేవలం ప్రాతినిధ్యం కాకుండా నిర్ణయాధికారం దక్కాలి
- మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క

2



## తెలంగాణలో పెట్టుబడులకు
# అపార అవకాశాలు

- దేశంలోనే అత్యంత ఆకర్షణీయమైన పెట్టుబడుల గమ్యస్థానంగా తీర్చిదిద్దుతున్నాం
- విద్యా, సాంకేతిక సంస్థలను బలోపేతం చేస్తున్నాం
- ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేస్తున్నాం
- ప్రపంచస్థాయి సంస్థలను ఆకర్షించేందుకు ఈ ప్రాజెక్టు కీలకంగా మారనుంది
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



2

## ఇందిరమ్మ ఇండ్ల టవర్స్ కోసం
# భారీగా దరఖాస్తులు

- అప్లికేషన్లకు ఒక్కరోజే గడువు
- 7,340 ఫ్లాట్ల కోసం 35,125 దరఖాస్తులు వచ్చాయి
- తెలంగాణ హౌసింగ్ బోర్డు వైస్ చైర్మన్ వి.పి. గౌతమ్ వెల్లడి



2

# టిమ్స్ ప్రారంభానికి సన్నాహాలు

- త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నాం
- హాస్పిటల్ ప్రారంభమైన రోజు నుంచే రోగులకు ఎలాంటి ఇబ్బందులు రావొద్దు
- అన్ని వ్యవస్థలు సమన్వయంతో పనిచేసేలా ముందస్తు కార్యాచరణ సిద్ధం చేసుకోవాలి
- హాస్పిటల్‌లోని ప్రతి విభాగం ప్రారంభానికి ముందే పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉండాలి
- ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

2



## ఆగస్ట్ 15 నుంచి
# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

- సంగారెడ్డిలో అధికారికంగా ప్రారంభించనున్న సీఎం రేవంత్
- జిల్లాల్లో ప్రణాళిక, సమన్వయం, అమలు బాధ్యతను కలెక్టర్లకు అప్పగింత
- లబ్ధిదారులకు ఎదురయ్యే ఇబ్బందులను వెంటనే పరిష్కరించాలి
- అందుకోసం 'ప్రత్యేక గ్రీవెన్స్ సెల్' ఏర్పాటు చేయాలి
- జిల్లాల వారీగా సీనియర్ అధికారులను నోడల్ అధికారులుగా నియమించాలి
- రోజూ జరిగే పంపిణీ పురోగతి వివరాలను పౌరసరఫరాల కమిషనర్‌కు నివేదించాలి
- కలెక్టర్లకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు కీలక ఆదేశాలు



2

## దొంగ ఓట్ల తొలగింపును
# అడ్డుకునేందుకు కుట్రలు


- కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నాయి
- ఎస్ఐఆర్ ప్రక్రియ రాజ్యాంగబద్ధమైన ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం జరుగుతోంది
- కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రక్రియ కాదు
- అర్హులైన ప్రతి పౌరుడికి కొత్త ఓటు కల్పించడమే ఎస్ఐఆర్ ముఖ్య ఉద్దేశం:ఎన్. రాంచందర్ రావు

2



# దేశభక్తిపై మాకు పాఠాలు చెబుతారా?

- అసలైన దేశభక్తులు కాంగ్రెస్ పార్టీకి చెందినవారే
- స్వాతంత్ర్య ఉద్యమంలో కాంగ్రెస్ పోషించిన పాత్రను ప్రజలు గుర్తుంచుకోవాలి
- దేశ స్వాతంత్ర్యం కోసం బీజేపీ, ఆర్ఎస్ఎస్ చేసిందేంలేదు
- బీజేపీకి చెందిన వారు ఎవరైనా స్వాతంత్ర్య ఉద్యమంలో జైలుకు వెళ్లారా?
- దేశ రాజ్యాంగాన్ని కాపాడేందుకు రాహుల్ గాంధీ ప్రజల్లోకి వెళ్తారు
- బీజేపీలో ప్రజల మధ్యకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకునే నాయకుడు ఎవరైనా ఉన్నారా?
- కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే



2

## స్కూల్ క్విజ్‌లో
# సావర్కర్ ప్రశ్నపై వివాదం

- తీవ్ర రాజకీయ దుమారం..విచారణకు ఆదేశించిన ప్రభుత్వం!
- బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని జనరల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్‌కు ఆదేశాలు

2



# ఏపీ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలకు నోటిఫికేషన్

- ఈ నెల 17వ తేదీ నుంచి ఉభయ సభల సమావేశాలు ప్రారంభం
- ఐదు రోజుల పాటు నిర్వహించే అవకాశం




**విశ్వంభర, ఏపీ బ్యూరో:** ఆంధ్రప్రదేశ్ శాసనసభ వర్షాకాల సమావేశాలకు గవర్నర్ అబ్దుల్ నజీర్ నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ నెల 17వ తేదీ నుంచి ఉభయ సభల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. 17వ తేదీ ఉదయం 9 గంటలకు శాసనసభ, ఉదయం 10 గంటలకు శాసనమండలి ప్రారంభమవుతాయి. ఈ సమావేశాలను సుమారు నాలుగు, ఐదు రోజుల పాటు నిర్వహించే అవకాశం ఉన్నట్లు సమాచారం. సభ ఎన్ని రోజులు జరగాలి? అజెండాలో ఏ ఏ అంశాలు ఉండాలనేది 17న జరిగే శాసనసభ వ్యవహారాల సలహా కమిటీ (బీఏసీ) సమావేశంలో ఖరారు చేయనున్నారు. ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన ఐదు ఆర్డినెన్సులకు సంబంధించిన బిల్లులను ఈ సమావేశాల్లోనే సభ ముందుకు తీసుకురానుంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, అమరావతి అభివృద్ధి, ప్రాంతీయ సమతుల్యాభివృద్ధి, పరిశ్రమలు-పెట్టుబడులు, మెగా డీఎస్సీ, జాబ్ క్యాలెండర్, విద్యుత్ ఛార్జీల నియంత్రణ, భోగాపురం విమానాశ్రయం, పోర్టుల నిర్మాణం, సంక్షేమం మరియు భూ సంస్కరణలపై సభలో విస్తృతంగా చర్చించే అవకాశం ఉన్నట్లు అధికార పార్టీ వర్గాల సమాచారం.